## నెల్లూరు సంగతులు

# పోలీస్ చెరలో నరహంతకులు

నెల్లూరు పట్టణంలోని రామ్మూర్తి నగర్‌లోని కాంట్రాక్టర్ రమణారెడ్డి ఇంట్లోకి జొరబడి ఇద్దరు మహిళలను కత్తులతో పొడిచి గాయపరిచి 14సవర్ల బంగారు నగలు పట్టుకెళ్లిన దొంగలు పోలీసుల చేతికి చిక్కిపోయారు. వీళ్లు మహా మాయగాళ్లు, నరహంతకులని పోలీసుల దర్యాప్తులో తేలింది. బాలాజీ నగర్‌లో ఓ అపార్ట్‌మెంట్‌లో 1.50లక్షల రూపాయల నగదు, కొంత బంగారం, పొగతోటలో ఓ వృద్ధురాలిని చంపుతామని బెదరించి చెవుల్లోని కమ్మలను తీసుకెళ్లినట్లు అంగీకరించారు. వీరిని విచారించగా పలు జిల్లాల్లో దొంగతనాలు, హత్యలు కూడా చేసినట్లు ఒప్పుకొన్నారు. కడపకు చెందిన బుల్లారామ్, కరీంనగర్ జిల్లా వేములవాడకు చెందిన యూసఫ్‌లు గతంలో కలసి దొంగతనాలు చేస్తుండేవారు. వీరిలో ఒకడైన బుల్లారాం వేములవాడలో ఓ మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని ఉండేవాడు. యూసఫ్ దగ్గరవ్వడంతో ఆమె బుల్లారాంకు దూరమైంది. ఇది మనసులో పెట్టుకొన్న బుల్లారాం, స్నేహితుడు యూసఫ్‌ను ఒక రోజు బాగా మద్యం తాగించి వేములవాడ గ్రామ శివార్లలో ఉన్న నవక తోటకు తీసుకెళ్లి హత్యచేసి గుంటత్రవ్వి పాతిపెట్టి వచ్చేశాడు. అదే విధంగా గుంటూరులో కూడా ఓ ఇంటిలో నగదు, రివాల్వర్‌ను కూడా దొంగలించాడు. అయితే అప్పటి నుంచి వీరు పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్నారు. వీరు పది రోజుల కిందట రామ్మూర్తినగర్‌లో తెలిసిన లారీ డ్రైవర్ ఇంటికి వచ్చారు. దోపిడీకి నెల్లూరు రమణారెడ్డి కాంట్రాక్టర్ ఇంటిని ఎన్నుకొన్నారు. మగవారు లేని సమయంలో

తరువాయి 15పేజీలో

# బ్రేకులు లేని అవినీతి

నెల్లూరు ప్రాంతీయ ఉపరవాణా కమీషనర్ కార్యాలయంలో అవినీతికి అంతే లేకుండా పోతూంది. ఇక్కడ పని చేస్తున్న అధికారులు అక్రమంగా కోట్ల రూపాయలు సంపాదించి అవినీతి నిరోధక శాఖ వలలో చిక్కినా పరిస్థితిలో మార్పు రాలేదు. రవాణా కమీషనర్ కార్యాలయంలో అవినీతిని నిరోధించను ఏర్పాటు చేసిన కంప్యూటర్‌తో పని విధానం విఫలమయ్యింది. రవాణా కార్యాలయాల దగ్గర ఏజంట్లే అవినీతికి కారకులని ఈ వ్యవస్థను రద్దు చేసినా హైకోర్టు 'స్టే' ద్వారా రక్షణ పొంది ఏజంట్లు - అధికారులు అక్రమ స్నేహాన్ని కొనసాగిస్తూనే వున్నారు. జిల్లా నలుమూలల నుంచి నిత్యం వేలాది మంది వివిధ పనుల మీద వచ్చే వినియోగదారుల నేరుగా వెళ్లి పని పూర్తి చేయమని దరఖాస్తు పెడితే సవాలక్ష కొర్రులు పెడతారు. కార్యాలయంలో పని చేసే వుద్యోగులే ఫలానా ఏజంట్ వద్దకు వెళ్లమని సలహా లిస్తారు. సాయంత్రానికి సంపాదించిన వాటాల మొత్తాన్ని ఏజంట్లు, రవాణాశాఖాధికారుల ఇళ్ల వద్దకు వెళ్లి

### రవాణా శాఖలో ఇదే రీతి

ఇచ్చి వస్తుంటారు. వాస్తవంగా ఏదైన లారీ, కారు, బస్సుకు ఫిట్‌నెస్ సర్టిఫికేటు ఇవ్వాలంటే టైర్ల వద్ద నుండి పెయింట్ వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి. కాని వెయ్యి, రెండు వేలు తీసుకొని పెడ్డకు పోవాల్సిన వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు ఇస్తున్నట్లు గగ్గోలుగా వుంది. లంచమిస్తే హెవీడ్రైవింగ్ లైసెన్సు కూడా ఇంటికి నడిచి వస్తుంది. నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకొని కార్యాలయానికి వెళ్తే చెప్పులరిగి పోవాలి. ఇటీవల రవాణా శాఖలోని స్క్వాడ్ విభాగంలో పని చేసే బ్రేక్ ఇన్స్‌పెక్టర్ బ్రహ్మానందరెడ్డి ఆస్తులు ఏసీబీ దాడిలో కోట్ల రూపాయలు బయటపడ్డాయి. ఈ ఘటన ఈ శాఖలో అవినీతి ఏ మేరకు వుందనే విషయాన్ని బట్టబయలు చేసింది. రవాణా శాఖలో అవినీతికి ఎవరు బ్రేకులు వేస్తారన్న విషయం ప్రశ్నార్థకంగా మారింది.

# పశుగ్రాసం పంపిణీలో చిన్మయామిషన్

జిల్లాలో వర్షాభావ పరిస్థితుల మూలంగా గడ్డి లేకుండా అల్లాడుతున్న

తరువాయి 15పేజీలో

# నల్లబజారుకు 'నీలి'కిరోసిన్

నెల్లూరు పట్టణంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా వినియోగదారులకు అందాల్సిన వేల లీటర్ల నీలి రంగు కిరోసిన్ నల్లబజారుకు చేరుతుంది. ఈ వ్యవహారంలో రేషన్ షాపు డీలర్లు, పౌర సరఫరాల శాఖ కుమ్మక్కై వాటాలు పంచుకొంటున్నారు. కిరోసిన్ నల్ల బజారుకు తరలకుండా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కూపన్ల విధానం కూడా డీలర్ల తెలివి మూలంగా విఫలమయ్యింది. నెల్లూరు టౌన్‌లో లక్షకు పైగా తెల్లరేషన్ కార్డులున్నాయి. ప్రతి తెల్లకార్డుకు నెలకు ఎనిమిది లీటర్ల కిరోసిన్ పోయాలి. గ్యాస్ సిలిండర్ వుండి, పింక్ కలర్ కార్డు వుండేవారికి మూడు లీటర్ల కిరోసిన్ పోయాలి. నెల చివరి మూడు రోజుల్లో ఈ కిరోసిన్ పోసే కార్యక్రమాన్ని డీలర్లు చేపట్టి సగానికిపైగా తమ కోటాలోని కిరోసిన్‌ను నల్లబజారుకు తరలిస్తున్నారు. డీలర్లు డిమాండ్‌ను బట్టి లీటరును 12రూపాయల నుంచి 15 రూపాయల వరకు బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతుంటే, వీరి వద్ద కొన్న కిరాణా షాపుల వారు దీన్ని లీటరు 20రూపాయల వరకు విక్రయిస్తున్నారు. టౌన్‌లోని పద్మావతి సెంటర్, లేక్‌వ్యూ కాలనీ, వేదాయపాళెం, అంబేద్కర్‌నగర్, గాంధీనగర్, రంగనాయకులపేట, వెంకటేశ్వరపురం, కోటమిట్ట ప్రాంతాల్లోని డీలర్లు ఎక్కువ మొత్తంలో ఈ కిరోసిన్‌ను అమ్మేస్తున్నారు. బోగస్ కార్డులను అరికట్టామని అధికారులు చెప్పినా కూపన్లు ఇచ్చే సమయంలో డీలర్లు అధికారుల చేయితడిపి అవి రద్దు కాకుండా కూపన్లు పొంది లాభపడ్డారు. కార్డు కల్గిన వినియోగదారులు కొందరు కూపన్లను వినియోగించుకోకపోవడం, నెల చివరలో కిరోసిన్ పోయడం వంటి కారణాలు డీలర్లు లాభపడేట్లు చేస్తున్నాయి. సివిల్ సప్లయిస్ శాఖలోని అధికారులకు పెద్ద మొత్తంలో మామూళ్లు అందుతుండడం వల్ల ఈ విషయమేదీ ఆ శాఖ పట్టించుకోవడం లేదు.



# జిల్లాలో వేసవి ఉగ్రరూపం

విపరీతమైన ఎండలను తట్టుకోలేక
నెలలో జిల్లాలో130మంది ప్రాణాలు
కోల్పోయారు. మరణించిన వారిలో
ఎక్కువ మంది 60సంవత్సరాలు
పైబడిన వారు చంటి పిల్లలున్నారు.
17తేది 38.3డిగ్రీల సెంటి గ్రేడుగా
నమోదైన ఉష్ణోగ్రత మంగళవారం
7డిగ్రీల సెంటీగ్రేడ్‌కు ఎగబ్రాకి
తంలో ఎన్నడూ లేనట్లుగా రికార్డు
సృష్టించింది. మండే ఎండ, విపరీతంగా

**వడ దెబ్బకు 130 మంది మృతి**

వీస్తున్న వడగాలులను తట్టుకోలేక వృద్ధులు, పిల్లలు సొమ్మసిల్లి పడిపోవడం, తర్వాత ప్రాణాలు విడవడం నిత్య కృత్యమై పోయింది. మెట్ట ప్రాంతమైన ...జమూరు అరుంధతీవాడకు చెందిన ...గూరు అంజయ్య (70), నడిమూరుకు చెందిన గోపిరెడ్డి (60), కేశవులు (65), ...రరాఘవులు (48), గంగమిట్టకు చెందిన షేక్. బీబిజాన్ (85) వడ దెబ్బకు ప్రాణాలు కోల్పోయారు. అనుమ సముద్రం పేటలో సయ్యద్ గౌస్‌బాషా (62), సంగం గ్రామానికి చెందిన ఆళ్ల చెన్నయ్య (48), కావలి వెంకట నర సింహారావు (80), సౌత్ మోపూరు గ్రామానికి చెందిన రమణయ్య (70), గుండుపాక పెంచలయ్య (62) ప్రాణాలు కోల్పోయారు. వెంకటగిరిలో శ్రీరాం (58), అంకమ్మ (60), పెళ్లకూరులో గోళ్ల వెంకటయ్య వడదెబ్బకు ప్రాణాలు కోల్పోయారు. కావలి అంబేద్కర్ నగర్‌కు చెందిన రమణయ్య, రైల్వేస్టేషన్ రోడ్డు లోని నాగరాజశర్మ, పి. నాగభూషణం పొదలకూరులోని ఆవుల వెంకయ్య, సీతా రాం, నాగం అంకయ్య, కొత్తపల్లికి చెందిన వి. చినకొండయ్య, కొండూరు గోవిందు, నాగయ్య, వై. మనోరమ గ్రీష్మ తాపాన్ని తట్టుకోలేక తలలు వాల్చేశారు. ఆత్మకూరులో నారాయణ, ఉదయగిరిలో దాదీమా, ముత్తుకూరులో వెంకట సుబ్బయ్య, చేజర్ల గ్రామంలో శ్రీరాములు, సూళ్లూరుపేటలో చినఎల్లయ్య, వాకాడు సుబ్బమ్మలు చనిపోయారు. వడదెబ్బ తగిలి మృతి చెందిన వారికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం తక్షణం అందించమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశించారు. కాని ఆర్డీఓలు, ఎమ్మెల్యేలు మృతి చెందిన వారి బంధువులు వ్యక్తిగతంగా కలసి

తరువ 15పేజీలో

## జిల్లా వార్తలు



నెల్లూరు 26వ వార్డు పరిధిలోని లక్ష్మీనరసింహాపురంలో ఎన్.ఎస్.డి.పి. పథకం క్రింద వేస్తున్న సిమెంటు రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మునిసిపల్ ఇన్‌ఛార్జి ఛేర్మన్ సందానిబాష, వార్డు కౌన్సిలర్ బాలసుధాకర్, మద్దా రమణయ్య తదితరులు.

# కొమ్మి సంకలో దొంగ

రీకో ఆస్తులను తన ఆస్తులుగా భావించి అమ్మివేసిన హెల్పర్‌కు, ఆత్మ కూరు మాజీ శాసనసభ్యుడు కొమ్మి లక్ష్మయ్యనాయుడు అండగా నిలబడ దంతో, అతనిపై చర్యలకు అధికారులు మీన మేషాలు లెక్కపెడుతున్నారు. అనంతసాగరం మండలంలో హెల్పర్‌గా పనిచేస్తున్న తిరుపతినాయుడు సోమశిల సెక్షన్‌లోని 30 కరెంట్ స్తంభాలు, పది కిలోమీటర్లు వేసేందుకు పనికి వచ్చే వైరును రైతులకు అమ్మేశాడు. ఇటీవల ఈ ప్రాంతాల్లో రీకో ఎడిఇ, ఎఇలు ఆకస్మిక దాడులు నిర్వహించగా ఈ విషయం బయటపడింది. వెంటనే కనెక్షన్లు కట్ చేశారు. విచిత్రంగా అదేరోజు సాయంత్రం ఈ కేసు నుంచి తప్పిస్తానని హెల్పర్ రైతుల వద్ద నుంచి 70వేలు వసూలు చేసి రీ కనెక్షన్లు ఇచ్చాడు.

### రీకో అధికార్లకు మందలింపులు

విషయం తెలుసుకొన్న ఎడిఇ, ఎఇ ఈ హెల్పర్‌పై చర్య తీసుకోమని రీకో ఎమ్డీ రమణయ్యకు లిఖితపూర్వకంగా కోరారు. హెల్పర్, కొమ్మి లక్ష్మయ్యనాయుడ్ని శరణువేడడంతో గతంలో ఇటువంటి కరెంట్ వైర్లు, స్తంభాలు దొంగతనం చేసిన అనుభవమున్న 'కొమ్మి' అతనికి అభయమిచ్చారు. రీకో ఎమ్డీని, అనంత సాగరం మండల పరిషత్ కార్యాలయానికి పిలిపించి పత్రికల్లో వ్రాయలేని విధంగా నోటికొచ్చినట్లు తిట్టి తన మనిషిపై చర్యలు తీసుకొంటే అంతు చూస్తానని బెదిరించారట. దీంతో ఎమ్డీ ఈ విష యమై గమ్మునైపోయారు. రీకో సంస్థకు ఇన్‌ఛార్జ్ ఛేర్మన్‌గా కలెక్టర్ వ్యవహరిస్తు న్నారు. కాని ఆయన ఏనాడు కూడా ఆత్మకూరు వెళ్లి సంస్థ పరిపాలన వ్యవహా రాలు పర్యవేక్షించక పోవడంతో రీకో గబ్బుపట్టి పోయింది.

### నిధులు డ్రా - పని చేయలేదు

ఆత్మకూరు హరిజనవాడలో మంచినీటి సమస్య పరిష్కారానికి ఎని మిది నెలల క్రితం 40వేల రూపాయలు అడ్వాన్సుగా తీసుకొని పనిచేయడం మానేశారు. ఈ ప్రాంతంలో వున్న మంచి నీటి సమస్యను పరిష్కరించమని వార్డు సభ్యుడు నాగభూషణం, ఉపసర్పంచ్ తిరుపాలయ్యకు, సర్పంచ్ అల్లారెడ్డి అనుసూయమ్మ 40వేలు ఇచ్చారు. కాని వీరిద్దరు ఆ డబ్బు వాడుకొన్నారు. 25తేది జరిగిన పంచాయితీ సమావే శంలో వార్డు సభ్యురాలు ఈ విషయమై నిలదీయగా వ్యవహారం బయటపడింది. పనిచేయకుండా సర్పంచ్ అడ్వాన్సు ఇవ్వ డంపై జిల్లా పంచాయితీ అధికారి విచారణ జరిపించాల్సి వుంది.

### జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా బలరామరెడ్డి

సీతారాంపురం మండలం బసినేని పల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్

తరువ 10పేజీలో


**Sri Kasturi Devi English Medium High School**

**FOR BOYS & GIRLS**

*(Under the management of Kasturidevi Vidyalaya Committee)*

Kasturi Devi Vidyalayam premises, Dargamitta, Nellore-3. Ph: 2326461

RECOGNISED BY THE GOVT. OF A.P. FROM L.K.G. TO Xth CLASS

A CREDITABLE PERFORMANCE IN THE XTH CLASS EXAMS.

Located in the sprawling campus with lush green lawns and giant trees. The ambience reflects serinity tranquility.

We keep a low profile as service is our motto. We cater to moderate budgets without compromising on quality. Well qualified teaching staff under the expert guidance of a veteran educationalist. Yoga, Karate, Sports, Games, Computer education are the salient features.

Trust us with your kids for we rely on experience and service mindedness.

*Our motto is to promote leadership qualities and mould your children into good citizens.*

ADMISSIONS COMMENCED FROM PLAY CLASS, NURSERY CLASS TO TENTH.

VAN FACILITY AVAILABLE

G.V.K. REDDY
*President*

J.V. REDDY
*Secretary & Correspondent*



**ఎత్తు, వంకర పళ్ళు చికిత్స**




మే 31 అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ఎత్తు, వంకర పళ్ళు కలిగిన వారికి అతి తక్కువ వ్యయంతో ట్రీట్‌మెంట్ మరియు క్లిప్పుల చికిత్స అవసరమైన వారికి అతి తక్కువ ఖర్చుతో సర్జరీలు నిర్వహించబడతాయి.

ఈ సదవకాశం మే 31వ తేది నుండి జూన్ 14వ తేది వరకు మాత్రమే

సంప్రదించేందుకు, చికిత్సకు ఎక్కువ కాలం పడుతుంది కాబట్టి అపాయింట్‌మెంట్ తీసుకో కోరుతున్నాము.

స్మైల్ సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల

ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, రమేష్‌రెడ్డి నగర్, నెల్లూరు - 524 003.

☎: 2330949, 94402-75026

# [illegible]

## కర్ణాటక ప్రాజెక్టులపై దేశం నిరసన

కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న పరగోడు, నాగుల మడక ప్రాజెక్టులను నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ సోమశిల ప్రాజెక్టు వద్ద రేపు (31తేది) నిరసన కార్యక్రమాన్ని చేపట్టుతుంది. ఈ కార్యక్రమంలో మంత్రి చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్పీ రాజేశ్వరమ్మ, ఎమ్మెల్యేలు ప్రభాకరరెడ్డి, ప్రసన్నకుమార్‌రెడ్డి, దుర్గాప్రసాద్, విజయరామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొంటారు. ఇక్కడ నిర్వహిస్తున్న బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలంటున్నారు జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి.

ఈ నిరసన కార్యక్రమాన్ని తెలుగు నాయకులు ప్రాజెక్టులు నిర్మితమయ్యే చోట చేపడితే బాగుండేదేమో?


**3 ఇళ్ళు అమ్మబడును**

నెల్లూరు టౌన్‌హాల్ ఎదురుగా కర్ణాలవీధిలో 38 అంకణముల స్థలంలో డోర్‌నెం: 17/174, 17/175, 17/176లు గల మూడు ఇళ్ళు అమ్మకమునకు కలవు. వివరములకు

వగదాల వెంకట రంగం
A-Block No 707, [illegible] అపార్ట్‌మెంట్స్,
[illegible], హైదరాబాద్ - 500 004
ఫోన్: 23307249


## కండలేరులో మంత్రి

రాష్ట్ర సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఈరోజు (30తేది) కండలేరు అతిథి గృహంలో తెలుగుగంగ ప్రాజెక్ట్ పనులపై అధికారులతో సమీక్షా సమావేశం జరిపారు. ప్రకృతి కరుణిస్తే ఈ యేడాది కండలేరులో 30టిఎంసిలు, సోమశిలలో 55టిఎంసిల వరకు నీటిని నిల్వ చేసుకోవచ్చన్నారు. దీని కనుగుణంగా భూసేకరణ కార్యక్రమం పూర్తయ్యిందన్నారు. ఈ నీటి నిల్వలతో జిల్లాలో మరో ఐదులక్షల ఎకరాలను అదనంగా సాగులోకి తేవచ్చన్నారు. మంత్రి ఆలోచనలు బాగున్నాయి. వర్షాలే పడడం లేదు.


**స్థలం అమ్మబడును**

నెల్లూరు, దర్గామిట్ట, నిప్పో ఎదురుగా, చంద్రమౌళి నగర్ 1,2 వీధులకు ఎంట్రన్స్ వచ్చే 50 అంకణాల స్థలం అమ్మబడును. పుష్కలంగా నీరు వున్నది. వివరాలకు సంప్రదించండి.

ఫోన్: 2348060


## పార్టీకి తెలుగునేతల విరాళాలు

తిరుపతిలో జరిగిన మహానాడు కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం నేతలు పార్టీకి భూరి విరాళాలు ప్రకటించారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడైన, రాజ్యసభ సభ్యుడు పర్వతరెడ్డి ప్రభాకరరెడ్డి 10 లక్షలు విరాళమిచ్చారు. అల్లూరు, కావలి ఎమ్మెల్యేలు ఆదాల ప్రభాకరరెడ్డి, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి చెరి ఐదు లక్షల విరాళం అందించగా, మిగతా నేతలంతా కలసి మరో రెండు లక్షలిచ్చారు. జిల్లా నుంచి మొత్తంమీద పార్టీ ఖజానాలో 22లక్షలు జమపడ్డాయి.

## విశ్వయోగి విశ్వంజీ రాక

నెల్లూరులోని రామకృష్ణ సేవా సమితి నేతృత్వంలో శ్రీరామకృష్ణ పరమహంస జన్మదినోత్సవాన్ని 1తేది సాయంత్రం ఇందిరాభవన్‌లో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వయోగి విశ్వంజీ పాల్గొని ప్రసంగిస్తారు. మగర్ డాక్టర్ ఐ.అనిల్‌కుమార్‌రెడ్డి సభాపోషకుడు. నెల్లూరీయులను ఈ కార్యక్రమానికి తరలి రమ్మంటున్నాడు సేవాసమితి కార్యదర్శి ఎస్వీ.నరసింహారావు.

## మహానాడులో మురళీకృష్ణ భోజనం

మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలు, నాయకులకు భోజనం పెట్టే కాంట్రాక్టును నెల్లూరులోని మురళీకృష్ణ హోటల్ పొందింది. మూడు రోజులపాటు మురళీకృష్ణ గోపాలయ్య మహానాడు ప్రాంగణంలోనే వుండి రుచి, శుచికరమైన నెల్లూరు భోజనం పెట్టడంతో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు లొట్టలేసుకొంటూ తిన్నారు. మంచి భోజనం పెట్టినందుకు గోపాలయ్యకు గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా జ్ఞాపిక అందించి సత్కరించారు. ఈ భోజన కాంట్రాక్ట్ విలువ 40లక్షలుగా పార్టీ వర్గాలు చెప్పుకొంటున్నాయి. మొత్తం మీద గోపాలయ్య మంచి జాక్‌పాట్ కొట్టారు.

## నెహ్రూ వర్ధంతి

భారత ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 39వ వర్ధంతిని 27తేది ఇందిరాభవన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటి ఘనంగా జరిపింది. డిసిసి అధ్యక్షుడు సివి శేషారెడ్డి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, దేశాభివృద్ధికి నెహ్రూ చేసిన సేవలు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పనబ పెంచలయ్య, జడ్పీ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్, పందిళ్ళపల్లి అరుణమ్మ, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఉడతా వెంకట్రావ్, కోటేశ్వరరెడ్డి, హుస్సేన్, హరిబాబు యాదవ్, బాలసుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశిబిరానికి విశేష స్పందన

నెల్లూరు విజయమహల్ గేటు దగ్గరున్న శివప్రియ, చెవి, ముక్కు, గొంతు వైద్యశాల తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 150 మంది రోగులకు డాక్టర్ ఎ.వెంకటరమణారెడ్డి ఎండోస్కోపి, ఆడియో మెట్రి పరీక్షలు నిర్వహించి మందులు పంచిపెట్టారు.

## గోమతి జీ3సి

ప్రాథమిక విద్యాబోధనలో సరికొత్త విధానాలు ప్రవేశపెట్టి పేరు గడించిన నెల్లూరులోని గోమతి స్కూల్ నేతృత్వంలో గోమతి సెంటర్ ఫర్ కెరీర్స్ అండ్ కాంపిటీషన్స్ (జీ3సి) సంస్థను ప్రారంభించారు. ఐఐటి గురు రామయ్య పర్యవేక్షణలో ఇంటర్ నుంచే ఈ సెంటర్‌లో ఐఐటి, జిప్‌మర్, ఎఎఫ్ఎంసి, ఎఐఇఇఇ, ఎంసెట్ కోర్సులకు వెళ్లే విధంగా విద్యార్థులకు శిక్షణనిస్తారు. జీ3సి ప్రాజెక్ట్ గోమతి నిర్వాహకురాలు అరుణ ప్రతిష్టాత్మకంగా తీసుకొన్నారు. కాబట్టి ఇది ప్రగతిబాట నడవడం ఖాయం.

## ఎన్టీఆర్ జన్మదినం

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 81వ జన్మదినోత్సవాన్ని 28తేది పట్టణ తెలుగుయువత ఘనంగా నిర్వహించింది. పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు నూనె మల్లికార్జున యాదవ్ నేతృత్వంలో పార్టీ కార్యకర్తలు మూలాపేటలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం జూబ్లీ హాస్పిటల్‌లోని రోగులకు రొట్టెలు, పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కిన్నెర ప్రసాద్, సుబ్బరాయుడు, బాషా తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని స్వంతనిధులు వెచ్చించి ఏర్పాటుచేయను కౌన్సిలర్లు బాషా, కిన్నెర

తరువ 10పేజీలో


# శ్రద్ధాంజలి



శ్రీ కోడూరు వెంకట రమణారెడ్డి గారు
(1921 - 2003)

స్నేహశీలి, సౌజన్యమూర్తి, మా పెద్దాయన

**శ్రీ కోడూరు వెంకట రమణారెడ్డి గారు**

(పాపిరెడ్డిపాలెం, నెల్లూరు జిల్లా)

26-5-2003 సోమవారం మధ్యాహ్నం 2-15గంటలకు స్వర్గస్తులైనారు. వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

**ఉత్తర క్రియలు**

04-06-2003 బుధవారం రాత్రి నిలుపు
05-06-2003 గురువారం ఉదయం ఎత్తురేవు

హైదరాబాద్, 822-A, రోడ్ నెంబరు -40, జూబ్లీహిల్స్
మా స్వగృహమందు జరుగునని బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

| బావలు | భార్య | కుమారుడు |
|---|---|---|
| గండవరం ఆదిశేషారెడ్డి | శాంతమ్మ | వరప్రసాద్‌రెడ్డి |
| గండవరం సీతురామిరెడ్డి | సోదరి: మారంరెడ్డి భూదేవమ్మ | (మేనేజింగ్ డైరెక్టర్ - శాంతాబయోటెక్నిక్స్) ఫోను: 040-23548401, 23546111 |

**మనుమరాండ్రు**

కోడూరు బ్రదర్స్
మారంరెడ్డి బ్రదర్స్

నేదురుమల్లి సంగీత - గౌతమ్
జిన్నారెడ్డి స్రవంతి - శరత్

దేవళ్ల సుధ - సంపత్‌కుమార్‌రెడ్డి
బుర్లా లక్ష్మి - వెంకట కృష్ణారెడ్డి

**మునిమనుమరాండ్రు**

శృతి - సంజన

# ఇదే చరిత్ర ! విద్యారంగంలో జైత్రయాత్ర !!

## 2003 ఇంటర్మీడియట్, ఐఐటి- స్క్రీనింగ్, ఎంసెట్‌లలో నారాయణకు తిరుగులేని ఆధిక్యం

Jr. INTER



**4th** 458/470

M. KRISHNA KISHORE
H.T.No. 2247207



**4th** 458/470

B. VIJAYA MOHAN REDDY
H.T.No. 2245530

రాష్ట్రస్థాయి **2, 3, 4, 5, 6, 7, 8, 9, 10** స్థానాలు, 10 లోపు **48** స్థానాలతో పాటు 90% మార్కులు సాధించిన విద్యార్థులు **1123** మంది

Sr. INTER



**8th** 977/1000

A. HIMAJA
H.T.No. 6188316



**8th** 977/1000

K. MADHURI
H.T.No. 6181474

రాష్ట్రస్థాయి **4, 6, 7, 8, 9, 10** స్థానాలు, 10 లోపు **16** స్థానాలతో పాటు 950కి పైగా **375** మంది, 900కి పైగా **1460** మంది మార్కులు సాధించారు.

ఇంటర్మీడియట్... ఐ.ఐ.టి. స్క్రీనింగ్... ఎంసెట్... ఏ పరీక్షలోనైనా అద్భుత, అపూర్వ విజయాలు మాత్రం ఎప్పుడూ 'నారాయణ'వే. జూనియర్ ఇంటర్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 10 లోపు 48 స్థానాలు, ప్రత్యేకించి నెల్లూరు జిల్లాలో 84.22 శాతం ఉత్తీర్ణత 'నారాయణ' ఆధిక్యానికి గీటురాళ్లు. సీనియర్ ఇంటర్‌లో 10 లోపు 16 స్థానాలను నారాయణ విద్యార్థులు కైవసం చేసుకోవడం మరో సంచలనం. ఈ పరీక్షల్లో 88.96 శాతం ఉత్తీర్ణత నెల్లూరు నుంచే సాధించడం రాష్ట్ర విద్యా రంగంలో నారాయణ విద్యా సంస్థలకు తిరుగులేదని చాటిచెప్పడమే. అలాగే ఐ.ఐ.టి (జెఇఇ)-2003 స్క్రీనింగ్‌లో జాతీయ స్థాయిలో 804 మంది, రాష్ట్రంలో 402 మంది, కేవలం నెల్లూరు జిల్లా నుంచే 114 మంది క్వాలిఫై కావడం విద్యారంగ చరిత్రలోనే అపూర్వం. ఇక ఎంసెట్‌లో రాష్ట్రస్థాయి 2, 8, 11 వంటి ర్యాంకులతోపాటు మొత్తం ఫలితాలలో నారాయణ విద్యార్థులు 21 శాతం సాధించి సంచలనం సృష్టించారు.

**IIT-(JEE) 2003 స్క్రీనింగ్ టెస్ట్‌లో**

జాతీయ స్థాయిలో **804** స్థానాలు

రాష్ట్రంలో **402** స్థానాలు

జిల్లాలో **114** స్థానాలు

జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో అన్నిటా ప్రథమ స్థానం

### EAMCET - 2003



STATE **2nd** RANK

K. SRINIVASULU
H.T.No. 2209312



STATE **8th** RANK

K. KARTHIK
H.T.No. 2215209



STATE **11th** RANK


K. LOKESH KUMAR
H.T.No. 1540442

**ఇంజనీరింగ్ లో**

**2, 8, 11, 17, 18, 22, 26, 29, 31, 32, 52, 56, 57, 59, 63, 64, 68, 82, 85, 88, 100** వంటి స్టేట్ ర్యాంకులతో పాటు 1000 లోపు **213** ర్యాంకులు

**మెడికల్ లో**

**113, 139, 150, 157, 180, 186** వంటి స్టేట్ ర్యాంకులతో పాటు 1000 లోపు **50** ర్యాంకులు




అత్యుత్తమ ఫలితాలను సాధించిన
మా విద్యార్థినీ, విద్యార్థులకు హార్దిక శుభాభినందనలు

**COURSES OFFERED**

Groups :
M.P.C., Bi.P.C., M.E.C., C.E.C.
INTER + EAMCET + AIEEE +
IIT (JEE) + JIPMER
Intensive Coaching for
Bi.P.C. (INTER & EAMCET)

ఇంటర్ బోర్డువారి ఉత్తర్వుల ప్రకారం
**అడ్మిషన్లు జరుగుచున్నవి**

ఈ విద్యా సంవత్సరం నుంచి మద్రాసు బస్టాండు దగ్గర బ్రాంచిలో
డే - స్కాలర్స్‌కు ప్రముఖ **IIT** ప్రొఫెసర్లచే అత్యుత్తమ శిక్షణ

వివరములకు మా బ్రాంచి ఇన్‌ఛార్జిలను సంప్రదించగలరు.

# N నారాయణ
## విద్యా సంస్థలు - నెల్లూరు

**డే-స్కాలర్ విభాగాలు** • డే-కాలేజ్ కో-ఎడ్యుకేషన్, హరనాథపురం. ఫోన్ : 2330874.
• డే-కాలేజ్ కో-ఎడ్యుకేషన్, మద్రాసు బస్టాండ్ దగ్గర. ఫోన్ : 2344522.
• డే-కాలేజ్ కో-ఎడ్యుకేషన్, స్టోన్‌హౌస్‌పేట. ఫోన్ : 2344622. • డే-కాలేజీలన్నింటిలో M.P.C.తో పాటు Bi.P.C. (E.M & T.M) కలదు.
• డే-కాలేజీ బాలికలకు ఉచిత, కోవూరు నుండి వ్యాను సౌకర్యము కలదు.

**రెసిడెన్షియల్ విభాగాలు** • బాలుర రెసిడెన్షియల్ కాలేజ్, బ్రహ్మదేవం. ఫోన్ : 2374635, 98481 72522.
• బాలికల రెసిడెన్షియల్ కాలేజ్, హరనాథపురం. ఫోన్ : 2323793. • రెసిడెన్షియల్ ఐఐటి క్యాంపస్, హరనాథపురం. ఫోన్ : 2313939.
• రెసిడెన్షియల్ ఐఐటి క్యాంపస్, నరసింహకొండ. ఫోన్స్ : 2399684, 2399685.

## మహానాడు

### మొదటి పేజీ తరువాయి

(గ్రెస్, బిజెపి వంటి జాతీయపార్టీలు ఈ విషయంలో ఓట్ల దృష్టితో వేస్తున్న కప్పగంతులు చూసిన తర్వాత చంద్రబాబు తీసుకొన్న స్థిర రాజకీయ నిర్ణయాన్ని అభినందించకుండా వుండడం కష్టం. ఈ ఒక్క అంశంలో తప్ప తతిమా అన్నిటా మహానాడు మహాఘోరంగా విఫలమైందని చెప్పడం సముచితం. రేపటి ఎన్నికలలో పార్టీ ఓటమి తప్పదన్న అభిప్రాయం కార్యకర్తలలో నిస్తేజ భావనలు వెలుగుతున్నాయన్న విషయం గమనించి వాటిని పారద్రోలడానికి, కార్యకర్తలలో నైతిక స్థైర్యాన్ని పెంపొందింప జేయడానికి మొత్తం ఉపన్యాసాలను, తీర్మానాలను కేంద్రీకరించడం తప్ప రాష్ట్రం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక ప్రకృతిపర, సామాజిక సమస్యల నివారణకు పాలక పార్టీగా తాము చేయదగిన పని ఏమిటి అనే చర్చను జరిపించడంలో తెలుగుదేశం పార్టీ విఫలమైంది. కేవలం ప్రోత్సాహపు ఉపన్యాసాల కోసం అన్ని కోట్ల వ్యయంతో ఈ జాతర ఎందుకు? అయితే కార్యకర్తల మనోధైర్యం పెంచడంలో కూడా నేతలు ఎంతవరకు సఫలీకృతులు అయ్యారన్నది సందేహాస్పదమే. నిజానికి ప్రారంభ దినానికి ముందు రోజు సుడిగాలి వీచి, వేదికతో సహా మొత్తం పందిళ్లు కూల్పోవడం పార్టీ భవిష్యత్తుకు సంకేతమన్న చర్చ ప్రతిఒక్కరిలో విన్పించింది. రాజకీయాలలో సెంటిమెంట్లకు ప్రాధాన్యత జాస్తి. కటౌట్లు సైతం కుప్పకూలి పోవడంతో తమ పార్టీకి రాజకీయంగా అంతిమ దినాలు దాపురించాయన్న గుబులు, దిగులు ప్రతి కార్యకర్తలో కన్పించాయి. వాటిని దూరం చేయడం నేతలకు అలివికాలేదు. అందువల్లనే మహానాడులో రెండు డజన్లలోపు నేతలు తప్ప - మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం ఉత్సాహంగా పాలుపంచుకోలేదు. నిస్సారంగా, నీరసంగా వుండింది వాతావరణం.

BASKET BALL

LLF HIGH SCHOOL

ESTD - 1983

☎: 2328334

## లిల్లి లిటిల్ ఫ్లవర్ హైస్కూల్

Recognised by the Govt. of Andhra Pradesh

వేదాయపాళెం, నెల్లూరు - 524 004. ఇంగ్లీష్ & తెలుగు మీడియం

చదువుతో పాటు ఆటలకు ప్రాధాన్యమిచ్చు ఏకైక విద్యాసంస్థ

KEY BOARD



LKG to SSC ఇంగ్లీష్, తెలుగు మీడియం నందు అడ్మిషన్లు జరుగుచున్నవి.

- ముఖ్యమంత్రిగారి ప్రతిభా అవార్డు పొందిన సంస్థ.
- విశాలమైన ఆటస్థలం.
- మాథ్స్ నందు ప్రతి సం॥ 100కి 100 మార్కులు సాధిస్తున్న సంస్థ.

E.C. Narayana Reddy
M.A., B.L., B.Ed.
Correspondent

DANCE

SKATING

## V.R. హైస్కూల్ - నెల్లూరు

స్థాపితం 1873

(Ph: 2322226, 2320300, Fax : 2320300, www.vrcolleges.com)

విలువలతో కూడిన ఉన్నత విద్యా ప్రమాణాలతో విరాజిల్లుతూ ఖర్చులేకుండానే, కార్పొరేట్ వసతులు కల్పించే ఏకైక విద్యాసంస్థ

6-10వ తరగతి వరకు తెలుగు మరియు ఇంగ్లీషు మీడియంలలో బాలురకు మరియు బాలికలకు

ఫీజు : 6,7 తరగతులకు సంవత్సరమునకు కేవలం రూ॥ 60/-
8,9,10 తరగతులకు సంవత్సరమునకు కేవలం రూ॥ 71/-

2003-2004 సంవత్సరమునకు గాను అడ్మిషన్లు జరుగుచున్నవి. చేరగోరు వారు ప్రతిరోజు ఉదయం 9.00గం॥ల నుండి 12.30గం॥ల మధ్య V.R. హైస్కూల్ ఆఫీసునందు సంప్రదించవలెను.

స్వయంపాకుల శ్రీనివాసులు M.A., B.Ed., హెడ్మాస్టర్

ఆనం వివేకానందరెడ్డి B.A., సెక్రటరి అండ్ కరస్పాండెంట్

## V.R. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్

(V.R. కాలేజి) ఎ.సి.సుబ్బారెడ్డి బిల్డింగ్స్, నెల్లూరు.

(Ph: 2322226, 2320300, Fax : 0861 - 2320300, www.vrcolleges.com)

ఉన్నత విద్యా ప్రమాణాలతో మంచి ఫలితాలతో జాబ్ ఓరియంటెడ్ కోర్సులతో విరాజిల్లుతున్న విద్యా సంస్థ

ఈ క్రింది కోర్సులకు అడ్మిషన్లు జరుగుతున్నవి

**B.Sc (E.M.)**

- మ్యాథమాటిక్స్, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్ (M.P.Cs)
- బయోటెక్నాలజి, జువాలజి, కెమిస్ట్రీ
- మ్యాథమాటిక్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్ (M.S.Cs)
- మెడికల్ ల్యాబ్ టెక్నాలజి, కెమిస్ట్రీ, బయోకెమిస్ట్రీ
- మైక్రోబయాలజి, బయోకెమిస్ట్రీ, కెమిస్ట్రీ

**B.Com., (Computer Applications)**

అడ్మిషన్ల కొరకు ఉదయం 9-00 గంటల నుండి 12-30 గంటల వరకు V.R.I.A.S. ఆఫీసు నందు సంప్రదించవలెను

డా॥ సి.గిరిజ, డైరెక్టర్

ఆనం వివేకానందరెడ్డి B.A., సెక్రటరి అండ్ కరస్పాండెంట్

## గోమతి స్కూల్ మరియు గోమతి కాలేజ్

"ఐ.ఐ.టి. గురు రామయ్య" గారి పర్యవేక్షణలో....

## G3C

విద్యార్థుల ఉజ్జ్వల భవిష్యత్తుకు తోడ్పడే అన్ని రకాల విద్యలను అందించే ప్రతిభావంతులైన అధ్యాపక బృందం కలిగిన గోమతి స్కూల్ మరియు గోమతి కాలేజ్‌లో చేరండి.




**Residential**

Gomathy Nagar, Mini Bypass Road, Nellore - 524 003
Phone: 2319748, 2319749, 5519748.

**Day College**

Ramamurthy Nagar, Nellore - 524 003
Phone: 0861 - 2320945.

GOMATHY CENTRE FOR CAREERS AND COMPETITIONS

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-2327354. Offset Printing at Zaminryot Press, Nellore.